తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
11 మే 2026
పేజీలు 8

# చిట్యాలలో దర్జాగా సిండికేట్ దందా

## రౌడీల్లా వ్యవహరిస్తున్న మద్యం వ్యాపారులు



- ప్రైవేటు సైన్యంతో తనిఖీలు
- ట్రాలీ ఆటోలతో మద్యం సరఫరా
- వైన్ షాపు ఉన్నా సొంతగ్రామంలో కూడా మద్యం ఇవ్వరట
- అడ్డగోలుగా అడ్డదారులు
- చపట్టించుకోని అధికారులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** చిట్యాల మండల పరిధిలో మద్యం దుకాణాలకు అడ్డు అదుపు లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా సాగుతోంది. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపుల అనుమతులతో విచ్చలవిడిగా విక్రయాల వలన గ్రామాల్లో ప్రజలు మద్యానికి బానిసలవుతు కుటుంబాల మధ్య గొడవలతో చిన్నాభిన్నం అవుతున్నారు. కొన్ని చోట్ల మందు బాబులు చేసే గొడవలతో శాంతిభద్రతల సమస్యగా ఏర్పడిన సంఘటనలు ఉన్నాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలను బెల్ట్ షాపుల నిర్వాహకుల అమ్మకాలు జరుపుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం వ్యాపారులు సిండికేట్ దందాను రౌడీల్లా వ్యవహరిస్తూ, తనిఖీలు చేయడం, వారు చెప్పిన షాపుల్లోనే మద్యం కొనుగోలు చేయాలని అనధికార నిబంధనలు విధిస్తూ బెదిరింపులకు పాల్పడడం, ఇవన్నీ తెలిసినా సంబంధిత అధికారులు మామూళ్లమత్తులో జోగడం పలు విమర్శలకు తావిస్తుంది.

వార్త 4లో









# ఒకే కుటుంబంలో ఇద్దరి మృతి తీరని లోటు

- నివాళులర్పించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న

**గోవిందరావుపేట (జనం సాక్షి) :** ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులు మృతి చెందడం తీరని లోటు అని బి ఆర్ ఎస పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. మండలంలోని కర్లపల్లి గ్రామంలో తండ్రి కొడుకులు రసుపుత్ రాజు, రసపుత్ పవన్ బావిలోకి దిగినప్పుడు ఊపిరడక స్వర్గస్తుల య్యారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆదివారం కార్లపల్లి లోని వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తండ్రి కొడుకుల మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమం లో జంపన్న వెంట మాజీ ఎంపిటిసి. లకావత్ చందులాల్, మాజీ ఎంపిటిసి రామచంద్రు, వాగ, మోహన్ రాథోడ్,స్వామి నాయక్,ఇక అంజిబాబు,మోహన్ రావు,కళ్యాణ్ నాయక్, వంశీ,శివ,పవన్,గ్రామస్తులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా అక్రమ ఇసుక రవాణా



**సారంగాపూర్,మే10( జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా ఇసుక మాఫియా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయి. ఆదివారం సెలవు దినమైనప్పటికీ ఇసుక అక్రమ రవాణా ఆగకపోవడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా స్వర్ణ ప్రాజెక్ట్ ఆనుకుని ఉన్న గ్రామాల్లో జోరుగా ఇసుక రవాణా జరుగుతుంది రాత్రి సమయంలో నెంబర్ ప్లేట్ లేకుండా ట్రాక్టర్లు రోడ్లపై దూసుకెళ్తుండటంతో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ప్రధాన రహదారులు, గ్రామాల మధ్యకు వేగంగా వెళు తున్న ఇసుక ట్రాక్టర్లు ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నా నిబంధనల ప్రకారం.. నెంబర్ ప్లేట్, అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాల్సి ఉన్న, వాటి ఆనవాళ్లే కనిపించకపోవడం అక్రమ ఇసుక రవాణా రోజురోజుకీ పెరిగిపోతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని, అయితే ఒక ట్రాక్టర్ ఇసుకకు 4000 నుంచి 6000 వరకు తీసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాక రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక తరలింపు జరుగుతుండటంతో గ్రామాలలో శబ్ద కాలుష్యం, దుమ్ము ధూళి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా చిన్న తప్పుకే సామాన్యుడిపై చట్టం వెంటనే అమలవుతుంది... మరి ఇసుక మాఫియా విషయంలో ఎందుకు మౌనం? అంటూ పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసి, మాఫియా వెనుక ఉన్న వారిని బయటకు తీసుకురావాలని సారంగాపూర్ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు చేపట్టకపోతే, ఇసుక మాఫియా మరింత బలపడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు, ప్రకృతి సంపద కాపాడాలంటే అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# తొర్రూరు పట్టణంలో కృత్రిమ గ్యాస్ కొరత

- బ్లాక్ లో 2000 పలుకుతున్న గ్యాస్ సిలిండర్
- వినియోగదారుడు బుక్ చేసుకున్న వాటికి బ్లాక్ దందా
- హోటళ్లకు, పెళ్లిళ్లకు రెస్టారెంట్‌లకు లేని కొరత
- గ్యాస్ సప్లై ఆటో వాళ్ల చేతుల్లో..

**తొర్రూరు, మే 09 (జనం సాక్షి):** తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని తిరుమల భారత్ గ్యాస్ ఏజెన్సీ వారి చేతివాటంతో కృత్రిమ కొరత తో ఇబ్బందులు పడుతున్న తొర్రూర్ ప్రజానీకం.

వార్త మెయిన్ 7లో

# మోడీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు



శాయంపేట ,మే 10 (జనం సాక్షి)హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న ప్రధాని బహిరంగ సభకు బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మండల బీజేపీ అధ్యక్షుడు నరహరి శెట్టి రామకృష్ణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశాభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పనలో ప్రధాని మోడీ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత ఉత్సాహంగా సభకు బయలుదేరారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, సీనియర్ నాయకులు బూర ఈశ్వర్, భాషని విద్యాసాగర్, వనం దేవరాజ్, మండల కార్యదర్శి మేకల సుమన్, బూత్ అధ్యక్షులు, కదారి చంద్రమౌళి బాసని నవీన్, కన్నెబోయిన రమేష్, గొండ శ్రీను, మిట్టపల్లి శ్రీను,చెక్క దినేష్ మాడేడ్ల పైడి, కొంగర సుధాకర్, కోడెపాక సంజీవరావు, గాదె సుధాకర్, పైడిమల్ల సుధాకర్,సామల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల పట్టివేత ముగ్గురిపై కేసు నమోదు

## బచ్చన్నపేట ఎస్సై శ్రీకాంత్



బచ్చన్నపేట మే 10 ( జనం సాక్షి): అక్రమంగా కబేలకు తరలించడానికి సిద్ధం చేసిన మూగ జీవాలను పట్టుకొని వాటిని తరలించడానికి ప్రయత్నిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఏ శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఇటుకలపల్లి గ్రామ శివారులో గోవులు, ఎద్దులను అక్రమంగా హైదరాబాద్ కబేళాకు తరలిస్తున్నారనే సమాచారం తెలుసుకొని తనిఖీలు నిర్వహించగా, కబేళాకు తరలిం చేందుకు సిద్ధంగా ఉంచిన 3 ఆవులు, 6 ఎద్దులను గుర్తించి, ఒక అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు . ఈ ఘటనకు పాల్పడిన నిందితులైన నజీర్, ఉస్మాన్, రౌఫ్‌లపై కేసు నమోదు చేసామన్నారు.నిందితుడు నజీర్‌పై గతంలో కూడా ఇలాంటి కేసులు ఉన్నాయని తెలిపారు.రక్షించబడిన మూగజీవాలను సంరక్షణ నిమిత్తం కొలనుపాక జైన్ ట్రస్ట్ గోశాలకు తరలించామని మూగజీవాల అక్రమ రవాణా నిషేధించబడిందని ఇలాంటి అక్రమ రవాణాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయవలసిందిగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ప్రధాని మోడీ బహిరంగ సభకు సికింద్రాబాద్

## తరలివెళ్లిన బిజెపి నాయకులు

మహదేవపూర్ :మే10 (జనంసాక్షి): బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని పేరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి మోడీ ప్రజాఆగ్రహ సభకు బస్సులో మహదేవపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మనోజ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండా ఊపి తరలి వెళ్ళినారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ అధ్యక్షులు.మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి పార్టీలు ఓటింగ్ లు వ్యతిరేకంగా ఓటు వేసి బిల్లు రాకుండా చేసినందుకు మోడీ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ప్రజాహాగ్రహం సభ పేరుతో మహిళలు యువత పార్టీ శ్రేణులతో సభలు నిర్వహిస్తున్నమన్నారు. సికింద్రాబాద్ సభలు నరేంద్ర మోడీ పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన అభివృద్ధి పలునను పలు సంక్షేమ పథకాలను సభ ద్వారా ప్రజలకు తెలియపరుస్తారని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బెంగాల్ లో విజయం సాధించిందని తెలంగాణ రాష్ట్రం లో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మనోజ్. బిజెపి నాయకులు ఇంకేంటి బాల్ రెడ్డి. ఆకుల శ్రీధర్ .సాగర్ల రవి. కన్నెబోయిన ఐలయ్య. బిజెపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.




# బతుకు వెతలు తీరాలంటే.. బంగారమే దొరకాల్సిందే

- పొట్టకూటి కోసం పొద్దంతా డ్రైనేజీలోనే వెతుకులాట
- దుర్వాసన భరిస్తేనే కుటుంబ పోషణ
- జలకడుగుల బతుకులు బంగారమయ్యేదెప్పుడో
- అష్టకష్టాలు పడుతున్న జలకడుగులు మదర్స్ డే స్పెషల్ ఎఫెక్ట్



ఖానాపూర్ రూరల్ 10 మే (జనం సాక్షి): బతుకుబండి ముందుకు సాగాలంటే సమాజంలో ఒక్కొక్కరు ఒక్కోరకమైన పనులు చేస్తూ కుటుంబ పోషణను సాగిస్తుంటారు. ఉపాధి కోసం ఎదురుచూడడం కంటే 'వెతకకపోతే బతుకు ముందుకు సాగదు' అని వెతుక్కోవడమే మార్గమని కొన్ని కుటుంబాలు ఎవరు సహించని పాతాళపు వృత్తిని ఎంచుకున్నారు. పస్తులుండకూడదంటే పొద్దస్తమానం డ్రైనేజీలో ఉండాల్సిందే. లేదంటే పస్తులు తప్పవు. పొద్దస్తమానం కష్టపడ్డ వచ్చేది రూ. 200-300 కూడా దాటదు. జానెడు పొట్టకోసం అష్టకష్టాలు పడుతున్న జలకడుగుల దీనగాథ ఇది...

పొద్దంతా డ్రైనేజీలోనే..మహారాష్ట్రలోని చంద్రపూర్, నాగపూర్ పరిసర ప్రాంతాల్లో కొన్ని వర్గాలకు చెందిన పలు కుటుంబాలకు చెందిన వీరు స్వర్ణకారుల నుంచి చేజారిన బంగారాన్ని వెతుక్కునేందుకు డ్రైనేజీలను ఎంచుకున్నారు. బతుకుదెరువు కోసం మహారాష్ట్ర నుంచి నిర్మల్ జిల్లా కేంద్రానికి వలసవచ్చి జీవనం సాగిస్తున్నారు. వీరు నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ఖానాపూర్, భైంసా, ముధోల్ వంటి కేంద్రాల్లో స్వర్ణకారులు బంగారు ఆభరణాలు వంటివి తయారు చేసే క్రమంలో వారి నుంచి చేజారిన చిన్న చిన్న బంగారు రేణువులు, ఆకురాయి చూర వంటివి దుకాణాల ముందు అరుగుపై, దుకాణాల ముందున్న డ్రైనేజీల్లో కంటికి కనిపించకుండానే ఎగిరి పడుతుంటాయి. అయితే వీటిని పోగుచేసుకునేందుకు ఆయా ప్రాంతాల్లో మార్కెట్ కు సెలవు రోజుల్లో స్వర్ణకారుల దుకాణాల ముందు గల అరుగులు, రోడ్లు ఊడ్చుకోవడంతో పాటు సమీపంలోని డ్రైనేజీ కాల్వల్లోకి దిగుతారు. అందులో బంగారు రేణువులు ఏమైనా దొరుకుతుందేమో అన్న చిన్న ఆశతో డ్రైనేజీలోని దుర్గంధభరితమైన వాసనను భరిస్తూ మానవ వ్యర్థ పదార్థాలను సైతం కడిగి అందులో దొరికే బంగారాన్ని ఒడిసిపడుతారు. ఇలా వరుసగా 3-4 రోజులు కష్టపడితే మహా అయితే రూ. వెయ్యికి మించవు. రోజుకు కనీసం రూ. 300 కూడా రావడం లేదని జలకడుగులు దీనంగా చెపుతున్నారు.బంగారం అమ్మీ నిత్యావసరాలే..పొద్దంతా డ్రైనేజీల్లో దిగి జలగడిగిన బంగారాన్ని వారం రోజుల పాటు పోగుచేసి యాసిడ్ లో ఉడకబెట్టి దానిని మేలిమి బంగారంగా తయారు చేస్తారు. అట్టి బంగారాన్ని తిరిగి స్వర్ణకారులకు విక్రయించి వచ్చిన నగదుతో నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని పేర్కొంటున్నారు. ఈ వృత్తివల్ల ఎప్పుడైనా అనారోగ్యం బారిన పడితే తమకు ప్రభుత్వ దవాఖానానే దిక్కని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిని మిల్లులకు తరలించాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



స్టేషన్ ఘన్పూర్, మే 10 ( జనం సాక్షి) :కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లుల కు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి, లింగంపల్లి, వెంకటాద్రి పేట, మల్కాపూర్, చిల్పూర్ గుట్ట లలో పర్యటిం చి అక్కడ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం నిల్వలు లేకుండా వెను వెంటనే మిల్లుల కు తలించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వేగవంతంగా రవాణా చేయుటకు దిశనిర్దేశం చేశారు. కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లారీ ల పైనే ఆధార పడ కుండా అవసరమైతే ఇతరాత్ర వాహనాలను ద్వారా మిల్లులకు చేరవేసేందుకు చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోజువారిగా కేంద్రాలో గల నిల్వలు, మిల్లులకు తరలించిన వివరాల నివేదికలను సమర్పించాల ని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించుటలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరా దని నిర్వాహకులకు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని సంచులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని,కేంద్రాలలో ఉండే ప్రతి ధాన్యం గింజను మిల్లులకు తరలించే వరకు శ్రమించాలని అధికారులకు కలెక్టర్ సూచిం చారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. ఏమైన సమస్యలుంటే తమదృష్టికి తెవాలన్నా రు.అలాగే ధాన్యాన్ని కొనుగోలుచేసిన వివరాలు, మిల్లులకు రవాణా చేస్తున్న ధాన్యం వివరాలను సంబంధిత రిజిష్టర్లలో పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశం చారు.ఈకార్యక్రమంలో సంబం ధిత అధికారులు, ఏపిఎం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాయంపేట ,మే 10 (జనం సాక్షి)శాయంపేట మండలంలోని జెడ్ పి ఎస్ ఎస్ బాలికల పాఠశాలకు సంబంధించిన 2001-2002 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం వరంగల్ లోని కొత్త వాడ కెమిస్ట్రీ భవన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 6 నుంచి 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్యారాణి, రేవతి, పద్మ, శశికళ, సుధారాణి పూర్వ విద్యార్థులు హైమావతి, వనిత, సునీత ,వీణ, స్వాతి ,మమత తదితరులు పాల్గొన్నారు

# సలహా సంఘం సభ్యుల ద్వారా నేటి నుంచి డబ్బుల పంపిణీ



**వరంగల్ ఈస్ట్, మే 10 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని ఏకశిలా నగర్ గల ఏకశిలా పరపతి సంఘం సలహా సంఘం సభ్యుల ద్వారా సభ్యులకు డబ్బుల పంపిణీ తో పాటు, నెలవారీ తీసుకునే డబ్బులను కూడా సోమవారం నుండి తీసుకునేందుకు తీర్మానించారు. ఈ మేరకు ఏకశిల పరపతి సంఘం సమావేశం ఏకశిల నగర్ సంఘం భవనంలో పరపతి సంఘ ఎన్నికల అంశంపై అత్యవసర సమావేశం బోరిగం నర్సింగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కొంతమంది సంఘంపై ఆరోపణలు చేస్తున్న తరుణంలో సంఘం అధ్యక్షులు అందరి సమక్షంలో నిల్వ ఉన్న డబ్బులను చూపించారు. సంఘ భవిష్యత్తు, సభ్యుల డిపాజిట్ల భద్రత, సంఘ లావాదేవీల పారదర్శకతపై విస్తృతంగా చర్చించారు.సభలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఇప్పటి వరకు ఉన్న పాత కొత్తగా ఎన్నికైన కమిటీలను రద్దు చేయాలని తీర్మానించారు. సభ్యుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచు కొని నలుగురితో సలహా కమిటీనీ నియమించారు. ఈ కమిటీ పరపతి సంఘంలోని అన్ని ఆర్థిక లావాదేవీలు, చూసుకుంటారు .అలాగే సంఘ సభ్యులకు సోమవారం ( నేడు)ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున ఇవ్వనున్నట్లు కమిటీ ప్రకటించింది. సంగం యధావిధిగా డబ్బులు తీసుకోనున్నట్లు చెప్పారు. చెల్లింపులుపూర్తిగా పారదర్శకం గానిర్వహించబడతాయని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. పరపతి సంఘానికి సంబంధించిన ఆదాయం, వ్యయాలు, సభ్యుల పొదుపు నిధులు మరియు ఇతర ఆర్థిక లావాదేవీలపై నివేదిక సిద్ధమైన తరువాత, సంఘ ఎన్నికల తేదీ అధికారికంగా ప్రకటిస్తామని కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, ఏకశిల పరపతి సంఘంలోని సభ్యులంతా మధ్యతరగతి మరియు నిరుపేద దినసరి కూలీ కార్మికు లేనని, వారు కష్టపడి సంపాదించిన పొదుపు మొత్తాలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సభ్యుల డబ్బు సురక్షితంగా ఉండేందుకు ప్రతి సభ్యుడు సలహా కమిటీకి సహకరించాలని అన్నారు. ఐకమత్యంతో ఉండి ఏకశిలా పరపతి సంఘం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా పలువురు కోరారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే బర్త్ రఫ్ చేయాలి



**హనుమకొండ ప్రతినిధి మే 10 (జనం సాక్షి)** :తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త ధర్నా మరియు నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ఆధ్వర్యంలో హనుమకొండ కాంగ్రెస్ భవన్ కూడలి వద్ద ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరై ధర్నా కార్యక్రమంలో పాల్గొని బండి సంజయ్ తనయుడు బండి సాయి భగీరథ్ ను అరెస్ట్ చేయాలి, కేంద్ర మంత్రివర్గం నుండి బండి సంజయ్ ను వెంటనే భర్తరఫ్ చేయాలి అంటూ ప్లకార్డ్స్ చేత పట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి సాయి భగీరథ్ మైనర్ బాలికను లైంగికంగా వేధించిన కేసులో అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కేంద్ర మంత్రివర్గం నుండి బండి సంజయ్ ను వెంటనే భర్తరఫ్ చేయాలి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 'బేటీ బచావో -- బేటీ పడావో' అంటూ ప్రచారం చేసే బీజేపీ నాయకులు, ఇప్పుడు ఈ ఘటనపై ప్రజలకు సమాధానం చెబుతారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కొనసాగితే బాధిత మైనర్ బాలికకు న్యాయం జరిగే అవకాశం లేదు. అని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్నామనే గర్వంతో విర్రవీగుతూ చట్టాన్ని చుట్టంలా మార్చుకోవాలని చూస్తు న్నారు. అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# మోదీ సభకు పర్వతగిరి నుండి భారీగా తరలిన కార్యకర్తలు



**పర్వతగిరి మే 10 : (జనం సాక్షి)**హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు భారతీయ జనతా పార్టీ పర్వతగిరి మండలం నాయకత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లారు. పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను, నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ మండలం నలుమూలల నుండి కార్యకర్తలు ఉత్సాహంగా సభకు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ పర్వతగిరి మండలం అధ్యక్షుడు హార్కవత్ వినోద్ సమన్వయం చేయగా, జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, జిల్లా నాయకులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యువమోర్చా అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్ తదితర నాయకులు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. కార్యకర్తల రాకపోకల ఏర్పాట్లు, సభకు తరలింపు కార్యక్రమాలు క్రమబద్ధంగా నిర్వహించి పార్టీ శక్తిని చాటిచెప్పారు.

## వృథాగా పోతున్న భగీరథ నీరు...

## పట్టించుకోని అధికారులు



**కుబీర్, మే 10, (జనంసాక్షి):** వేసవి కాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం వల్ల కుబీర్ మండల కేంద్రంలోని బట్టి గల్లీలో నీరు వృథాగా పోతోంది. ఒకవైపు భూగర్భ జలాలు ఎండిపోయి ప్రజలు చుక్క నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే, ఇక్కడ కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో లీటర్ల కొద్దీ నీరు మురికి కాలువల పాలవుతోంది. ప్రజల అవసరాలు తీర్చాల్సిన మిషన్ భగీరథ నీరు.. వృథాగా పోయి మురుగు కాలువల్లో చేరుతోంది. కుళాయిలకు ట్యాప్‌లు అమర్చకపోవడమే ఈ దుస్థితికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటిని ఆపడానికి వీలు లేక, ఆ నీరంతా మురికి కాలువలోకి వెళ్ళి వృథాగా పోతుంది. వేసవిలో నీటి విలువను గుర్తించి, వెంటనే స్పందించి కుళాయికి ట్యాప్‌లను ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మహబూబాబాద్, మే 10(జనం సాక్షి):**మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి స్థానిక కొండపల్లి గోపాల్ రావు నగర్ కాలనీ సీపీఐ శాఖ ఆధ్వర్యం లో అక్షర హాస్పిటల్ వారి సహకారంతో చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్బి.అజయ్ సారధి రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ అక్షర హాస్పిటల్ చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పేదలకు వరంగా ఉందని అన్నారు. వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు ఇవ్వడం, అక్షర హాస్పిటల్ కి వెళ్లినటువంటి ప్రతి పేషెంట్ కు ఓపి ఫీజులు లేకుండా వైద్యం అందించడం డాక్టర్ కొప్పుల ప్రదీప్ రెడ్డి చిన్నపిల్లల వైద్య నిపుణులుకి అభినందనలు తెలిపారు. ఈ ఉచిత చిన్న పిల్లల వైద్య శిబిరంలో పాల్గొనీ సద్వినియోగం చేసుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య క్యాంపులు మంచి మనసుతో ఇంకా ఎక్కువ నిర్వహించా లని, పేదవారి పిల్లలకు సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ ప్రదీప్ రెడ్డి కి సూచించారు. ఈ చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరం క్యాంపులో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిండ్ల సాంబలక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెలుగు శ్రావణ్ , కాలనీ శాఖ సహాయ కార్యదర్శి ఎండి.మహమూద్, ఆకుల రంజిత్, ఎర్రోజు పద్మ, అక్షర హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో మొక్కజొన్న పంట దగ్ధం

## రూ. 2 లక్షల 50 వేల నష్టం



**చెన్నారావుపేట, మే 10 ( జనం సాక్షి):** విద్యుత్ ఘాతంతో మొక్క జొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని ఉప్పర పల్లి గ్రామ ంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబ్ అనే రైతు మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంటను సాగు చేశాడు. మొక్కజొన్న పంట పై నుండి వెళ్తున్న విద్యుత్ తీగలు గాలి దుమారానికి ఒకదానికి ఒకటి తగిలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి మొక్కజొన్న పంట పై పడ్డాయి. ఈ సంఘటనలో మొక్కజొన్న కంకులు మొత్తం కాలి బూడిద అయ్యాయి. సుమారు రూ. 2.50 వేల నష్టం వాటిల్లిందని భాదిత రైతు మహమ్మద్ యాకూబ్ బోధిస్తూ తెలిపాడు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

# ఘనంగా మదర్స్ డే వేడుకలు

**రామకృష్ణాపూర్, మే 10 (జనంసాక్షి):** పట్టణంలోని 21 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ వార్డులోని మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మహంకాళి శ్రీనివాస్, పార్వతి విజయ మాట్లాడుతూ సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలని పేర్కొన్నారు . జన్మనిచ్చిన తల్లిని వృద్ధాప్య సమయంలో కన్న బిడ్డల వలె చూసుకోవాలని కుమారులకు సూచించారు. తల్లిదండ్రులను పట్టించుకోకుండా వృద్ధాశ్రమం, అనాధాశ్రమాలలో చేర్పించే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, నరసింహం, తిరుపతి, మహిళలు పాల్గొన్నారు.



# నూతన దంపతుల ఆశీర్వాదం

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ కుటుంబ సభ్యుల ప్రత్యేక హాజరు



డోర్నకల్, మే10 (జనం సాక్షి) : మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కుల వెంకన్న పావని కుమార్తె ప్రియాంక మహేష్ వివాహ వేడుకలు శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రముఖ కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. వివాహ వేడుకకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున అతిథులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహానంతరం ఆదివారం వెన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆశీర్వాద కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ సతీమణి జాటోత్ ప్రమీల ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులు ప్రియాంక--మహేష్‌లకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో దాంపత్య జీవితం సంతోషకరంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల మధ్య ఇలాంటి కుటుంబ వేడుకలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుక ప్రాంగణం విద్యుత్ అలంకరణలు, పూలతోరణాలు, సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది. అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా, వచ్చిన వారందరూ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాసం శేఖర్, ఆంగోత్ వెంకన్న, మధు శెట్టి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షురాలు కళావతి, కొప్పుల రంజన్, మోహన్. ఉప సర్పంచ్ మల్లయ్య . వెంకన్న తదితర నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన దంపతులు ప్రియాంక--మహేష్ దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు



మహాదేవపూర్, మే 10 (జనంసాక్షి) : అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు పర్శవేయిన రాజమల్లు యాదయ్ శనివారం రాత్రి హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. మృతుడి పార్థివ దేహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మృతి చెందిన సమాచారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు తెలవగానే మృతుని నివాసానికి వెళ్లి నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ .మాజీ సర్పంచ్ వేమునూరు రమాదేవి శేఖర్ రెడ్డి. కాళేశ్వరందేవస్థానం డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య. కుంభం పద్మ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్ .ఎ.విలాస్ రావు. మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్రార్. మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్. గ్రామ కమిటీ అధ్యక్షులు బీరం బాపురెడ్డి. మాజీ వార్డ్ మెంబర్ కోడిపెల్లి చిన్నమల్లయ్య. వార్డు మెంబర్ నగునూరి మొండయ్య. యూత్ అధ్యక్షులు పర్శవేన్ని నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్న ప్రభాకర్. కార్యకర్తలు మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిగ్మా కాలేజీకి మారిన మహిళ గురుకుల డిగ్రీ కళాశాల

వరంగల్ ఈస్ట్, మే 10 (జనం సాక్షి) : వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని నాయుడు పెట్రోల్ పంపు సమీపమున గల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ తూర్పు కళాశాల వరంగల్ నుండి ఖాజీపేటకు వెళ్ళు బట్టుపల్లి మార్గమందున గల పూర్వపు సిగ్మా జూనియర్ కళాశాల భవనమునకు మార్చబడింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కావున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు గమనించగలరని తెలియజేసారు. ఈ విద్యాసంవత్సరమునకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అడ్మిషన్ పొందిన విద్యార్థులు దోస్తు ప్రక్రియ పూర్తిచేసుకొని తమ సర్టిఫికెట్లను అడ్మిషన్ల ఇంచార్జ్ లకు అప్పగించాలన్నారు.

# కళాశాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్



మహాదేవపూర్, మే10 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలలో ఈనెల 11 నుండి17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా తీసుకోవాల్సిన చర్యల గురించి కళాశాల అధ్యాపక బృందం సన్నాహక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏడు రోజులు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాల నిర్వహణకు ప్రజా ప్రతినిధులు. పలు రాజకీయ నాయకులు. అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ప్రభుత్వ నిర్వహించే ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ అన్నారు.

# పరకాల క్రికెట్ లీగ్ ప్రారంభం



పరకాల, మే 10 (జనం సాక్షి): హనుమకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలో స్థానిక యువతను ప్రోత్సహించడానికి శివ 11 టీం ఆధ్వర్యంలో పరకాల క్రికెట్ లీగ్ ను ముఖ్య అతిథులుగా, చందుపట్ల రాజిరెడ్డి, పరకాల 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్ , బిజెపి నాయకులు కానుగుల గోపీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలు శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తా అన్నారు. శరీరాన్ని మరియు మనసును బలపరుస్తుందని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల డిహైడ్రేషన్ లోనే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని ఎక్కువగా నీరు తీసుకోవాలని తగిన జాగ్రత్తలు తీసుకుంటూ. సాయంత్రం లేదా ఉదయం సమయంలో క్రికెట్ ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో, రంజిత్, అశోక్, దిలీప్, శివ, రోహిత్, అజ్మీర సాయి, ఆకుల వెంకటేష్, సిద్ధు, రాజేష్, నవి, టీవీ రాజు, గణేష్, ప్రశాంత్, యాకూబ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ది లింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం విరాళం అందజేత



ఆత్మకూర్, మే 10 (జనం సాక్షి): హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో పురాతన కాకతీయులనాటి శివాలయాన్ని పునర్నిర్మాణంలో భాగంగా సిద్ద లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన వాస్తవ్యులు తుప్పురి వెంకటస్వామి-భాగ్యలక్ష్మి దంపతులు వారి కుమారుడు డాక్టర్ తుప్పురి నర్సింహా స్వామి-దేవిక దంపతులు రూ 10016/-లు ఇవ్వడం జరిగింది.వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ సిద్ది లింగేశ్వర స్వామి వారి దీవెనలు ఉండాలని జీవితంలో ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని శ్రీ సిద్ది లింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణ కమిటీ వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎన్నపురెడ్డి రాజిరెడ్డి, మానగాని శంకర్, తాటిపర్తి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ రీజియన్, అప్పారెల్ ( పీఎం మిత్ర)పార్క్ ప్రారంభోత్సవం





వరంగల్ ప్రతి నిధి, మే 10(జనంసాక్షి): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ నుంచి వర్చువల్ విధానంలో ప్రధాన మంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ రీజియన్ అండ్ అప్పారెల్ (పీఎం మిత్ర) పార్క్లో భాగమైన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ను ప్రారంభించారు. ఆదివారం వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్నికాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పరిధిలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్య రాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి లు,జోనల్ మేనేజర్ స్వామి, సంగెం తహసీల్దార్ రాజ్ కుమార్ ఈ సన్నివేశం లో పాల్గొని తిలకించారు.

# 26 వ వాడబలిజ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



నూగూర్ వెంకటాపురం మే 10 (జనంసాక్షి) : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ ప్రతి గ్రామం లో వాడబలిజ 26 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. 26-05-2026 తారీకు నాడు వాడబలిజ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జెండా ఎగరవేసి పండుగ వాతావరణం లో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల కమిటీ, నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యా వంతులు, మహిళా మణులు, తప్ప కుండా హాజరు కావాలని కోరారు. ప్రతి గ్రామం లో వాడబలిజ జెండా ఎగరవేసి వాడబలిజల ఐక్యతను సాటుకొని మన కులం మన బలం అనే నినాదాలు చేస్తూ వాడబలిజ కులస్తులు సైనికుల వలె పని చేయాలని పిలుపు నిచ్చారు.

# ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శిని పోలీసులు ముందస్తు అరెస్ట్



మహాదేవపూర్ :మే 10 (జనంసాక్షి ) :సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్స్ లో ప్రధానమంత్రి మోదీ సభ ను నిర్వహిస్తున్న నేపథ్యములో ముందస్తు చర్యగా ఈ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజుకుమార్ రుదు పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినారు. సందర్భంగా అరెస్టును ఎస్ ఎస్ఐ సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని నూతన జాతీయ విద్యా విధానాని రద్దు చేయాలని అన్నారు.

# వాలీబాల్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై సూరి



మంగపేట మే 10(జనంసాక్షి) : ములుగు జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో నేటి నుండి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలను మంగపేట పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు. సమస్త మండల క్రీడాకారులు ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్సై టివిఆర్ సూరి మాట్లాడుతూ ముఖ్యంగా యువత క్రీడాలతో మానసిక ఉల్లాసాన్ని, స్నేహపూర్వక వాతావరణాన్ని మెరుగుపరుచుకోవచ్చని ఆయన అన్నారు. అలాగే ఉత్తమ సమాజ నిర్మాణం కోసం యువత పోలీస్ శాఖ తో కలిసి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# చిట్యాలలో దర్జాగా సిండికేట్ 'దందా'..

వైన్స్ లో లిమిటెడ్ లిక్కర్‌తో మందు బాబులకు మద్యం వ్యాపారులు చుక్కలు చూపిస్తున్నారు. వారు ఇచ్చిన మద్యంనే కొనుగోలు చేసి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావాల్సిన బ్రాండ్ దొరకదు, వ్యాపారులు అందుబాటులో ఉంచిన ఒకటి, రెండు బ్రాండులే తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలే వేసవి కాలం కావడంతో ఎక్కువ మంది బీర్ తాగడానికి ఇష్టపడుతున్నారు. కానీ వారికి కావాల్సిన బ్రాండ్ వైన్స్‌లో ఉండదు అలా అని మండలంలో ఇంకా ఎక్కడా దొరకదు అనుకుంటే పొరపాటే వైన్స్‌లో ఉండని అన్ని రకాల బ్రాండ్లు మండలంలో ఉన్న అన్ని బెల్ట్ షాపుల్లో దొరుకుతాయి. వైన్స్‌లో అమ్మితే కిక్ ఏమీ ఉంది బెల్ట్ షాపులో అమ్మితే నే సిండికేట్ దందా కి కిక్ వస్తుంది. ప్రతి బాటిల్ పై ఎమ్మార్పీ రేటుకి అదనంగా రూ.20వసూలు చేస్తూ ఎక్సైజ్ పాలసీని తుంగలో తొక్కి ప్రజల సొమ్ము అప్పనంగా దోచుకుంటూ దందా సాగిస్తున్నట్లు సమాచారం. చిట్యాల మండలకేంద్రంలో రెండు, చల్లగరిగలో ఒకటి సహా మొత్తం మూడు షాపులను టెండర్ ద్వారా దక్కించుకున్న వ్యాపారులు సిండికేట్లుగా ఏర్పడి పెట్టిన పెట్టుబడిని తక్కువ సమయంలో దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.




### చల్లగరిగ వైన్ షాపులో స్థానిక బెల్ట్ షాపులకు మద్యం ఇవ్వని వైనం..

చిట్యాలమండలంలోని చల్లగరిగలో స్థానిక బెల్ట్ షాపులకు మద్యం విక్రయించకపోవడంతో చోట మోట వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా వైన్ షాపు ఉన్నా, మండలకేంద్రంలో బెల్ట్ షాపుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైన్ షాపు లోనే తీసుకురావాలని యజమానులు జులుం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలు తుంగలో తొక్కి ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని రౌడీల్లా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా ట్రాలీ ఆటోలను ఏర్పాటు చేసుకుని గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నెలనెలా వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు ఆశపడి వారి దందాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

### శృతి మించుతున్న సిబ్బంది ఆగడాలు..


వైన్స్ సిండికేట్ సిబ్బంది ఆగడాలు రోజు రోజుకు హద్దు మీరుతున్నాయి. మండలంలో ప్రధాన రహదారిపై కొన్ని ప్రాంతాలను ఎంచుకొని అనధికార చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకొని వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారులపై దాడులు చేస్తూ మద్యం బాటిళ్లను అక్రమంగా స్వాధీనం చేసుకుంటూ కొత్త దందాకి తెరలేపారు. ప్రైవేట్ సైన్యం పని మండలం లోని బెల్ట్ షాపులను తనిఖీ చేయడం, వారు చెప్పిన షాపు కాకుండా వేరే షాపులో తెచ్చిన మద్యం కనిపిస్తే దోచుకెళ్లడం. ఎంత బ్రతిమిలాడినా, బెదిరించి, రౌడీల్లా వ్యవహరిస్తూ మద్యం బలవంతంగా ఎత్తుకెళ్తున్నారు. మండలంలో వైన్స్ సిండికేట్ చేస్తున్న అక్రమ దందాపై ఎక్సైజ్ శాఖ అధికారులు.. తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ సిండికేట్ కి కొమ్ము కాస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా కాంపెల్లి మురళి..



**ఎల్కతుర్తి (జనంసాక్షి)** : ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో ఆదివారం రోజున జీవి పురుషుల పొదుపు సంఘం 29వ మహాసభ సందర్భంగా డైరెక్టర్లు అధ్యక్షులు కాశీపెల్లి మురళి ఉపాధ్యక్షులు గా కడారి లక్ష్మణ్ ఎన్నికగా డైరెక్టర్లుగా బరీదుల రాజు రెడ్డి గొర్రె శంకర్ చిట్యాల రవీందర్ కడారి రాజు ఎన్నుకొన్నట్లు కార్యవర్గం తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పొదుపు సంఘాల అభివృద్ధి కోసం పాటుపడి సభ్యుల సంఖ్యను పెంచుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా సంఘాన్ని బలోపేతం చేయడం కోసం డైరెక్టర్లు సంఘ సభ్యులతో కలిసి మెలిసి అభివృద్ధి కోసం ప్రణాళికలు చేపడతామని ఈ సందర్భంగా కాశీపెల్లి మురళి అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**చిట్యాల, మే 10( జనం సాక్షి):** మండల కేంద్రంలోని జూకల్ గ్రామానికి చెందిన కంచు కళావతి- రాజయ్య కుమారుడి వివాహానికి అదే గ్రామానికి చెందిన తోట యాదయ్య కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

- 4 లీటర్ల గుడుంబా స్వాధీనం
- ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్

**ఆత్మకూర్, మే 10 (జనం సాక్షి):** అత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా విక్రయాలపై విశ్వసనీయ సమాచారం అందడంతో, పోలీసుల దాడిలో ఒక మహిళను అదుపులోకి తీసుకుని 4 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్ తెలిపారు. ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాస్ , జె. శ్రీనివాస్ , ఆర్. ప్రవీణ్ కుమార్ , మహిళా కానిస్టేబుల్ సీహెచ్. రమాదేవి లతో కలిసి ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో గుడుంబా విక్రయాలు జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు ఇంటిని తనిఖీ చేయగా ఉడుత రమ ఇంట్లో 2 పాలిథిన్ కవర్లలో (ప్రతి కవర్‌లో 2 లీటర్లు చొప్పున) మొత్తం 4 లీటర్ల గుడుంబా లభ్యమైంది. అనంతరం ఇద్దరు పంచులను ఏర్పాటు చేసి వారి సమక్షంలో విచారించగా, ఉడుత రమా ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గుర్తు తెలియని వ్యక్తి వద్ద తక్కువ ధరకు గుడుంబాను కొనుగోలు చేసి, లీటరుకు రూ.300 చొప్పున అవసరమైన వారికి విక్రయిస్తున్నట్లు నిందితురాలు ఒప్పుకుట్లు, స్వాధీనం చేసుకున్న 4 లీటర్ల గుడుంబా విలువ సుమారు రూ.1,200. అందులో నుండి 180 మిల్లీలీటర్ల నమూనాను సేకరించి పరీక్ష నిమిత్తం ఆర్‌పీ అండ్ ఈఎల్, వరంగల్‌కు పంపామని ఆత్మకూర్ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## నరేంద్ర మోడీ నాయకత్వం ఈ దేశానికి శ్రీరామరక్ష

**తొర్రూరు,మే 10(జనం సాక్షి):** నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తెలంగాణ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసభకు తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మరియు తొర్రూరు రూరల్ మండలం అద్యక్షులు గట్టు రాంబాబు ఆద్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్ళడం జరిగింది. బీజేపి రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత, నిత్య కృషి వలుడు, భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు తెలంగాణా అభివృద్ధి కాంక్షిస్తూ సుమారు పది వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి రాష్ట్రానికి రావడం శుభ పరిణామం అని, నరేంద్ర మోడీ నాయకత్వం ఈ దేశానికి శ్రీరామరక్ష అని బెంగాల్ లో బీజేపీ గెలుపుతో మరోసారి నిరూపిత మైంది అని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కి ఎలాంటి వివక్ష లేకుండా టీమిండియా స్ఫూర్తిగా ప్రధాని నరేంద్ర మోడీ గారు అధిక శాతం నిధులను కేటాయిస్తూ తెలంగాణ సమగ్రాభివృద్ధికి చిత్త శుద్ధి తో



క్రృషి చేస్తున్నారు అని తెలిపారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం నరేంద్ర మోడీ గారి క్రేజ్ మరింత పెరిగింది అని, యువతలో నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల విపరీతమైన క్రేజ్ వచ్చింది అని, బెంగాల్ లో బీజేపీ పోరాట పటిమను యావత్ భారత ప్రజలు హర్షిస్తున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా కమలం జెండా ఎగురవేసే విధంగా బీజేపీ శ్రేణులు పని చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలోజిల్లాప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు, సిరిపాటి విశాల్,కాగు నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్,గుగులోత్ భాస్కర్ నాయక్,కొండ యాకన్న, సిహెచ్.విజయ్ కుమార్,గట్ల భరత్, గంధం రాజు,గుండా సురేష్,కొండపల్లి శ్రీనువాస్, కె.సోమయ్య,తాడిశెట్టి నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ జనగణన లో ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసుకోవాలి : తహశీల్దార్



**మహదేవపూర్, మే 10 (జనంసాక్షి ) :** స్వీయ జనగణన లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని తహశీల్దార్ ఎం సత్యనారాయణ స్వామి తమప్రకటనలో తెలిపారు. జనగణన 2027 లో భాగంగా మొదటి దశలో ఇండ్ల గణన మే11 నుండి జూన్ 9 వరకు కొనసాగుతుంది. ఇండ్ల గనణ కు సంబంధించి ఉపాధ్యాయులు గణకులుగా మీ గ్రామంలోని నివాసం యోగ్యమైన నివాసా యోగ్యం కాని ప్రతి ఇంటిని పాఠశాలను హస్టలను వాణిజ్య పరమైన ఇండ్లను కూడా సందర్శించి గణన చేస్తారు. ప్రజలందరు మీ ఇంటికి వచ్చిన ఉపాధ్యాయులకు సహకరించి ఇండ్ల గణనకి సంబంధించిన వివరాలను తెలియజేయలని తహశీల్దార్ సత్యనారాయణ స్వామి తెలిపారు.